17 వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 18 డిసెంబర్ 2023 పేజీలు : 8

# ఓటరు నమోదుకు మరో సదవకాశం

**- పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేద్దాం..! - జనవరి 1తో 18 ఏళ్లు నిండితే చాలు..**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 17):పార్లమెంట్ ఎన్నికలు సమీపి స్తుండడంతో ఎన్నికల సంఘం ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024 ప్రణాళిక విడుదల చేసింది. నమో దుకు...సవరణలకు అర్హులైన వారం దరూ జనవరి 22 వరకు దరఖాస్తు చేసు కోవచ్చు..ఫిబ్రవరి 8న ప్రకటించే తుది జాబితాలో మీరు కోరుకున్నట్లుగా చోటు దక్కనుంది.. మిగతా 2లో

# ఓటు నమోదుకు మరో అవకాశం

- ఓటు నమోదు చేసుకోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- జనవరి 1 నాటికి 18 ఏళ్ళు నిండినవారు అర్హులు
- జనవరి 6న, ముసాయిదా జాబితా విడుదల
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17): ఓటు హక్కు నమోదు కోసం ఎన్నికల సంఘం మరొక అవకాశం కల్పించింది. త్వరలో పం చాయతీ, లోక్ సభ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఓటు హక్కు నమోదుకు సవరణ చేపట్టింది. గత వారం రోజుల క్రితం ప్రక్రియ ప్రారంభం కాగా ఫిబ్రవరిలో తుది జాబితా ప్రకటనతో ముగియనుంది. రాబోయే ఎన్నికల దృష్ట్యా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నాయి. వచ్చే ఏడాది జనవ రిలో పంచాయతీ, ఏప్రిల్ లోక్ సభ ఎన్నికలు జర గనున్న నేపథ్యంలో మళ్లీ ఓటరు నమోదు కార్యక్ర మాన్ని చేపట్టనున్నారు.షెడ్యూల్ ఇలా:..

ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఓటర్లు 28,19,067 మంది నమోదు అయి ఉన్నారు.2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలి. ఫారం 6 ద్వారా నూతన ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జనవరి 6న, మూసా యిదా జాబితా, ఫిబ్రవరి 8న, తుది ఓటరు జాబితాను వెలు వరుస్తారు. ముసాయిదాలో భాగంగా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు,అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉంటుంది. అన్ని మండలాలు, పట్టణాలు, పురపాలక సంఘాల్లోని పోలింగ్ కేంద్రాల వారీగా ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు అధికా రులు సూచిస్తున్నారు. ఆన్ లైన్ లో కూడా దరఖా స్తులు చేసుకునేందుకు అవకాశముంది.అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జనవరి 2024 జనవరి 1 వరకు 18 ఏళ్లు పూర్తయిన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. దీనికోసం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ గా పేరు నమోదు చేసుకునేలా కృషి చేస్తాం. పోలింగ్ కేంద్రాల పరిధిలోని బీఎల్ఓ ల వద్ద నమోదుచేయాలని ఆయన సూచించారు.

# మీ దగ్గరున్న ఆధారాలు...

# మళ్లొక్కసారి పంపండి

- కిందిస్థాయి సిబ్బంది తీరుతో అప్రమత్తం
- పూర్తిస్థాయి రికార్డులు చూసిన తర్వాతే పరిష్కరించేందుకు నిర్ణయం
- ఇప్పటికీ ధరణిలో దాదాపు 35 వేల దరఖాస్తులు పెండింగ్
- వాటన్నింటినీ తహశీల్దార్లకు తిరిగి పంపిన ఉన్నతాధికారులు
- సంబంధిత పహణీలు, ఇతర సపోర్టింగ్ డాక్యుమెంట్లు తప్పనిసరిగా పంపాలని ఆదేశాలు
- ఆపై అన్ని దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు

## తహశీల్దార్లందరికీ కలెక్టర్ ఆదేశాలు


రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (డిసెంబర్ 17) : ధరణీలో చోటు చేసుకున్న లోటుపాట్లు, తప్పొప్పులను సరిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న వాళ్లు మరికొంత కాలం వేచిచూడక తప్పని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే సమస్య ఏదైనా నేరుగా కలెక్టర్ పై నెట్టేస్తూ... తమవద్ద ఏమీ లేదని తప్పించుకుంటున్న తహశీల్దార్ల తీరుతో దరఖాస్తు దారులు కలెక్టరేట్‌కు అనేకసార్లు చక్కర్లుకొడుతూనే ఉన్నారు. ఇంతకాలం తహశీల్దార్ల నుంచి రిపోర్టులు తెప్పించుకున్నవాళ్లు కొందరైతే... ఇంకా నోటీసులు జనరేట్ కూడా కాలేని స్థితిలో ఉన్న దరఖాస్తుదారులు మరికొంతమంది. కానీ తాజాగా కలెక్టరేట్‌లో చోటు చేసుకున్న కొన్ని అవకతవకల నేపథ్యంలో ఇప్పుడు అన్ని దరఖాస్తులకూ మల్లోసారి రిపోర్టులు పంపాలని కలెక్టర్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పాత రికార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. ధరణిలో నమోదైన అర్జీలను కొలిక్కి తేవడానికి ఆన్‌లైన్ నివేదిక సహా... పహాణీలు, పట్టాదార్ పాస్‌పుస్తకం తదితర ధ్రువీకరణలను పరిగణనలోకి తీసుకోవాలని సంకల్పించింది. వీటన్నింటితో క్షేత్రస్థాయి నివేదికను తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో తమ దరఖాస్తులు దాదాపు పరిష్కారానికి చేరువైందనే వారికి మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పదనేది సుస్పష్టం.

***హార్డ్‌కాపీ ఆధారంగానే...***

ఇప్పటివరకు ధరణిలో దరఖాస్తున్న వాటిని ఆన్‌లైన్‌లోనే తహసీల్దార్‌కు నివేదించి... అక్కడి నుంచి నివేదికను తెప్పించుకునే వారు ఉన్నతాధికారులు. ఆ ఆన్‌లైన్ నివేదిక ఆధారంగా అర్జీని ఆమోదించాలా? తిరస్కరించాలా అనే దానిపై కలెక్టర్ నిర్ణయం తీసుకునేవారు. అయితే ఈ నివేదికలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్న కొందరు అక్రమార్కులు తహసీల్దార్లతో చేతులు కలపడంతో భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత లోపించింది. అంతే మిగతా 2లో

# అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం కిక్కు..!

**మూడు నెలల్లో రూ. 617 కోట్ల విలువైన మద్యం విక్రయాలు**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 17 ):ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో మద్యం ఏరులై పారింది..మద్యం ప్రియులకు కిక్కు ఇవ్వగా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరింది..జిల్లాలో ఈ ఏడాది సెప్టెంబరు నుంచి నవంబరు వరకు రూ.617 కోట్లకు పైగా విక్రయాలు సాగాయి. గడిచిన రెండేళ్లలో వచ్చిన మొత్తం ఆదాయంలో సింహభాగం ఈ మూడు నెలల్లోనే వచ్చింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మద్యం గొలుసు దుకాణాలను మూసి వేసిన ప్పటికీ మద్యానికి గిరాకీ మరింత పెరగడం కొసమెరుపు.జిల్లాలో సెప్టెంబరు 20 23 నుంచి నవంబరు 30 వరకు 6,71,280 మద్యం పెట్టెలు, 8,47,737 బీరు పెట్టెలను విక్రయించగా రూ. 617 కోట్ల విలువైన మద్యాన్ని అమ్మడం ఎన్నికల పండగలో మద్యం ప్రియులకు ఇచ్చిన కిక్కు ఏపాటిదో ఇట్టే అర్థమవుతుంది.. మిగతా 2లో

## వికారాబాద్‌లో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్

# సుడిగాలి పర్యటన

- పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించిన స్పీకర్..
- ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు




వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్‌లో సుడిగాలి పర్యటన చేశారు. ఆదివారం వికారాబాద్‌కు చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా వికారాబాద్ వచ్చిన సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పోలీస్ అధికారులు గౌరవ వందనం స్వాగతం పలికారు. మిగతా 2లో

# మీ దగ్గరున్న ఆధారాలు... మల్లొక్కసారి పంపండి

**మొదటిపేజీ తరువాయి...** కాకుండా... తప్పుడు నివేది కలతో భూ యాజమాన్య హక్కులు అసలైన పట్టాదారు కు కాకుండా... వేరొకరికి దాఖలు పరచాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరీ ముఖ్యంగా నిషేధిత జాబితాలో ఉన్న సర్కారీ భూముల వ్యవహారంలో ఇలాంటి అక్ర మాలు కొన్ని చోటుచేసుకుంటున్నట్లు తేలింది. 22ఏ నుంచి తీసేసేలా స్థానిక తహసీల్దార్లతో నివేదిక తెప్పిం చుకొని విలువైన భూములను కొల్లగొడుతున్నట్లు స్పష్టమైంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ధరణి అర్జీల పరిష్కారంలో అవకతవకలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి గుర్తించారు. తన ప్రమేయం లేకుం డానే కిందిస్థాయి అధికారులు లాగిన్ ఐడీలతో అర్జీల కు ఆమోదముద్ర వేయడం వివాదాస్పదమైంది. సాంకే తిక లోపాలను అసరాగా మలుచుకొని ఈ తతంగా నికి కొందరు కిందిస్థాయి సిబ్బంది పాల్పడినట్లు తేలడంతో అప్రమత్తమైన కలెక్టర్... నివేదికలను కూలంకషంగా పరిశీలించిన తర్వాతే రెవెన్యూ సమ స్యల పరిష్కారానికి ముందడుగు వేయాలని నిర్ణయిం చినట్లు తెలిసింది.

***తప్పుబట్టిన సీఎం రేవంత్‌రెడ్డి***

ధరణిలో చోటు చేసుకుంటున్న లోటుపాట్ల విషయం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో కూడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. సరైన ధ్రువీకరణ పత్రాలు, సమ్మదగిన ఆధారాల్లేకుండా భూ యజమాన్య హక్కులు బదలా యించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ క్రమంలోనే రెవెన్యూ యంత్రాంగం ధరణిలో ఉన్న లోపాలను సవ రించడమే కాకుండా... కిందిస్థాయి నుంచి వచ్చే నివేదికలను కూడా సూక్ష్మంగా పరిశీలించేందుకు వీలుగా ఆన్‌లైన్ నివేదికలే కాకుండా... ఆఫ్‌లైన్‌లోనూ హార్డ్ కాపీని తెప్పించుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది.

***పెండింగ్‌లో దాదాపు 35 వేల దరఖాస్తులు***

భూములకు సంబంధించిన రికార్డులన్నీ తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఉంటాయి. పహాణీలు మొదలు... పట్టాదారు పాసు పుస్తకాల నఖలు, భూమి శిస్తు చెల్లిం చిన రసీదులు ఇలా ప్రతి రికార్డు అక్కడే ఉంటుంది. ఏదైనా భూమికి సంబంధించి వివాదం తలెత్తినప్పుడు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డులనే ప్రామాణికంగా తీసుకుని, వాటిని పరిష్కరిస్తుంటారు. ఇందులో పొందుపర్చిన వివరాలను ఆధారంగా చేసుకునే తహశీల్దార్లు రిపోర్టులు తయారు చేస్తుంటా రు. క్షేత్రస్థాయి అధికారులు ఇచ్చే ఈ రిపోర్టులే ధరణి దరఖాస్తుల పరిష్కారంలో సైతం కీలకం. అయితే పాత రికార్డుల్లో ఉన్న వివరాలకు భిన్నంగా కొన్ని రిపోర్టులు వస్తున్నట్లు ఆరోపణలు ఉండడంతో... భూమి పూర్వాపరాలను పరిశీలించకుండా కలెక్టర్లు కూడా వారిచ్చే రిపోర్టులపైనే ఆధారపడాల్సి వస్తుంది. ఒక్కో సారి కలెక్టర్లు కూడా వీటిని గుడ్డిగా ఆమోదించి... ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొవాల్సి వస్తుండడంతో... ఆన్‌లైన్ రిపోర్టులతో పాటు ఆఫ్‌లైన్ రికార్డులను సైతం పరిశీలించడం వల్ల వీటికి చెక్‌పెట్టొ చ్చని కలెక్టర్ భావిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా ధరణి పోర్టల్‌లో దాదాపు 35 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. కలెక్టర్ ఆశించిన విధంగా రిపో ర్టులు తయారుచేసి, పంపడం కూడా క్షేత్రస్థాయి రెవె న్యూ సిబ్బందికి తలకు మించిన భారమేనని అధికా రులు వాపోతున్నారు.

***ఆ కేసు ముందుకు సాగేనా.?***

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా ఇటీవల జిల్లా కలెక్టర్ ఎంతో బిజీ సమయంలోనూ పలు దరఖా స్తులను పరిష్కరించాల్సి వచ్చింది. ఇదే అదనుగా భావించిన కొందరు అక్రమార్కులు 53 కోర్టు కేసులు, 2 పెండింగ్ మ్యూటేషన్లు, 2 ల్యాండ్ మ్యాటర్స్, 16 అర్బన్ లాండ్ పట్టాదారు పాసుబుక్, 23 నిషేధిత జాబి తా దరఖాస్తులు, 3 పాస్‌బుక్ డేటా కరెక్షన్ దరఖాస్తు లను క్లియర్ చేయించుకున్నారు. ఇదంతా తనకు తెలి యకుండానే జరిగిపోయిందని చెబుతున్న కలెక్టర్... తహశీల్దార్లు పంపిన ఫిజికల్ రిపోర్టులు డి-సెక్షన్ నుంచి ఇంకా తన వద్దకు చేరకుండానే ఆ వివాదాస్పద మాడ్యుల్స్‌కు సంబంధించిన మరికొన్ని దరఖాస్తులు క్లీయర్ అవ్వడాన్ని ఆమె సీరియస్‌గా తీసుకున్నారు. విషయం బయటపడ్డ వెంటనే అంతర్గత విచారణ చేప ట్టడం, అందుకు ధరణి కో-ఆర్డినేటర్ నరేష్, ఆపరేట ర్ రమేష్‌లు కారణమయ్యారనే నిర్ధారణకు వచ్చిన వెం టనే వారిపై శాఖాపరమైన చర్యలకు పూనుకోవడం. ఆపై ఆదిభట్ల పోలీసుస్టేషన్‌లో లిఖిత పూర్వక ఫిర్యాదు చేయించడం చకచకా జరిగిపోయాయి. ఆ తరువాత మరింత స్పష్టత కోసం ఆయా దరఖాస్తులకు సంబం ధించిన సమగ్ర వివరాలను తమకు అందజేయాలని కోరుతూ సీసీఎల్ఏకు లేఖరాశారు. ఇంతవరకు బాగా నే ఉన్నా... దాదాపు రెండు వారాల క్రితం వెలుగు చూసిన ఈ వ్యవహారంలో పోలీసులు చేసిన దర్యాప్తు ఎంతవరకు వచ్చింది. అసలు ఈ అక్రమాల వెనుక దాగిఉన్న అదృశ్య శక్తులు ఎవ్వరనేది గుర్తించక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తు విషయాన్ని అలా ఉంచితే... ప్రాథమికంగా తప్పుచేశారనే అనుమానంతో పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తులపై సైతం ఎలాంటి చర్యలు తీసుకు న్నారనేది బహిర్గతం చేయకపోవడంతో ఈ కేసు తగిన రీతిలో ముందుకు వెళుతుందా..? లేదా..? అనే అనుమానాలు అటు భూ బాధితులు, ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం కిక్కు!



**మొదటిపేజీ తరువాయి...** కట్టడి చేసినా...రంగారెడ్డి జిల్లా 2 డిపో వ్యాప్తంగా 153 మద్యం దుకాణాలు, 71 బార్లు ఉన్నాయి.జిల్లా 2 డిపో పరిధిలో మొత్తం 224 నిర్వహిస్తున్నారు.శాసనసభ ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే మద్యం అమ్మకాలపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా గ్రామాల్లోని బెల్టుషాపులను మూసివేయడంతోపాటు నిర్వాహకులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశారు. అంతేకాకుండా మద్యం అక్రమంగా తరలించకుండా వాహన తనిఖీలను ముమ్మరం చేశారు.అక్రమంగా మద్యం సీసాలను తరలించేవారిపై కూడా కేసులు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో దుకాణాల్లో మాత్రమే నిబంధనల మేరకు మద్యం కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఒక వ్యక్తి ఆరు మద్యం బాటిళ్లు (లిక్కర్), 12 బీర్లను మాత్రమే వెంట తీసుకెళ్లేందుకు అనుమతినిచ్చింది. ఎన్నికల్లో మద్యం రవాణాను అధికారులు కట్టడి చేసినప్పటికీ అమ్మకాలు భారీగా పెరిగాయి.జిల్లాలో 2021 డిసెంబరు 1 నుంచి 2023 నవంబరు 30 వరకు 58,81,266 మద్యం పెట్టెలు, 69,81,737 బీరు పెట్టెలను విక్రయించగా రూ. 5,383.3 కోట్ల ఆదాయం వచ్చింది. అందులో ఈ ఏడాది సెప్టెంబరు నుంచి నవంబరు వరకు మూడు నెలల వ్యవధిలోనే రూ.617 కోట్ల అమ్మకాలు జరగడం విశేషం.

# ఓటరు నమోదుకు మరో సదవకాశం

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 17):పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎన్నికల సంఘం ప్రత్యేక సంక్షిప్త సవరణ(ఎస్ఎస్ఆర్) -2024 ప్రణాళిక విడుదల చేసింది.నమోదుకు...సవరణలకు అర్హులైన వారందరూ జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు..ఫిబ్రవరి 8న ప్రకటించే తుదిజాబితాలో మీరు కోరుకున్నట్లుగా చోటు దక్కనుంది..2024 జనవరి 1 నాటికి మీకు 18 ఏళ్లు నిండనున్నాయా...అయితే ఆలస్యం చేయకండి.. ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోండి..ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మీ కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో కాకుండా వేర్వేరు చోట్ల ఓటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందా..మీ అందరి ఓట్లు ఒకేచోటకు మార్చుకోండి.రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అందరూ కలిసివెళ్లి ఒకేచోట ఓటు వేయండి. తిప్పలు పడిన ఓటర్లు..నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చాలా మంది ఓటర్లు ఇబ్బంది పడ్డారు.కుటుంబసభ్యుల ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉండడమే ఇందుకు కారణం.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఒకే కుటుంబంలోని వారు వేర్వేరు చోట్ల ఓటు వేయాల్సి వచ్చింది.ఈ ప్రత్యేక సవరణలో ఇలాంటి సమస్యలను గుర్తించి సరిచేసుకోవచ్చు.. జనవరి 1తో 18 ఏళ్లు నిండితే చాలు..2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే వారందరూ వజ్రాయుధం లాంటి ఓటు హక్కును పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు..ఆన్‌లైన్‌లో కాని స్థానిక బీఎల్వోల వద్దకు వెళ్లి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు ఫారం-6లో వివరాలను నింపాలి.దానిని ఎన్నికల అధికారులు పరిశీలించి ఓటు హక్కును కల్పిస్తారు. జనవరి 6న ముసాయిదా..ఫిబ్రవరి 8న తుదిజాబితా ప్రకటన..ఫొటో మార్పిడి, పేర్లలో తప్పులు, పుట్టిన తేదీ వివరాలను సరిచేసుకోవడం, పోలింగ్ కేంద్రం మార్చుకోవడానికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వీటిని పరిశీలించి జనవరి 6న ముసాయిదా జాబితాను ప్రకటిస్తారు.దాంతో దరఖాస్తు గడువు ముగియదు.జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు ప్రకటించిన ముసాయిదాలో ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరిస్తారు.ఆ సమయంలో శని,ఆదివారాల్లో ప్రత్యేక డ్రైవ్‌లను కూడా నిర్వహిస్తారు.వచ్చిన అభ్యంతరాలు, దరఖాస్తులను ఫిబ్రవరి 2 వరకు పరిశీలించి పరిష్కరిస్తారు.ఫిబ్రవరి 8న తుది జాబితా వెల్లడిస్తారు. 5,82,114 మంది ఓటర్లు...ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 5,82,114 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 3,03,146 మంది పురుషులు, 2,78,924 మంది మహిళలు ఉన్నారు.44 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు.ఎస్ఎస్ఆర్-2024 కార్యక్రమంతో వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వీటిపై దృష్టి సారించాలి..క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయనున్న బీఎల్వోలు జాబితాలో చనిపోయిన వారి, రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని గుర్తించాలి. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో వినియోగించిన ఓటరు జాబితాలో మృతి చెందిన ఓటర్ల వివరాలు ఉన్నట్లు గుర్తించారు.

వికారాబాద్‌లో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్

# సుడిగాలి పర్యటన



**మొదటిపేజీ తరువాయి...**

అనంతరం గోదుమగూడ గ్రామ పరిధిలో నూతనంగా వెలసని ట్రాన్స్ విచికా రీసార్ట్‌ను ప్రారంభించారు. తదనంతరం పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ధారూర్, మోమిన్‌పేట్ మండలాలలో ముఖ్య నాయకులతో కలిసి వికారాబాద్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు.





# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17) : హరిహర తనయుడు అయ్యప్ప స్వామి మహాపడిపూజ కన్నుల పండుగగా జరిగింది. నార్సింగి గ్రామంలో గురుస్వామి గుణాల రమేష్ నివాసంలో మహాపడిపూజను నిర్వహించారు. పడిపూజ కార్యక్రమం ప్రతి యేడాదిలాగే ఈ యేడాది కన్నుల పండుగగా నిర్వహించారు. దివంగత సీతారామన్ గురుస్వామి శిష్యులు రమేష్ గురుస్వామి తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి యేడాది అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వానర సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వగ్గు ప్రభాకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ డిసెంబర్ 17 : రాష్ట్రీయ వానర సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన వగ్గు ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రీయ వానర సేన జాతీయ అధ్యక్షుడు నామ్ రామ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సుంకర ప్రభాకర్ రెడ్డి వగ్గు ప్రభాకర్ కు నియామకు పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని అన్ని దేవాలయాలు దేవాలయ పరిరక్షణ కోసం హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని వగ్గు ప్రభాకర్ తెలిపారు.

## మారుతి వ్యాయామశాలకు పరికరాలను అందించిన బీజేపీ నాయకుడు బండ చంద్రారెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మైలార్ గడ్డలోని పురాతన మారుతి వ్యాయామశాలకు జిమ్ మల్టీస్టేషన్ ఎక్విప్ మెంట్ పరికరాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు బండ చంద్రారెడ్డి వితరణగా అందించారు. ఈ మేరకు వ్యాయామశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మల్టీస్టేషన్ ఎక్విప్‌మెంట్ ను బండ చంద్రారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఎనిమిది దశాబ్దాల క్రితం ఏర్పాటైన మారుతి వ్యాయామశాల జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎంతోమంది క్రీడాకారులను అందించిందని, వ్యాయామశాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుఉ తనవంతు సాయంగా మల్టీస్టేషన్ ఎక్విప్‌మెంట్ పరికరాన్ని వితరణగా అందించానని అన్నారు. ఈ పరికరం ద్వారా ఒకేమారు తొమ్మిది మంది వ్యాయామం చేసే వెసులుబాటు ఉందన్నారు. మల్టీస్టేషన్ ఎక్విప్‌మెంట్‌ను అందించిన బండ చంద్రారెడ్డిని మారుతి వ్యాయామశాల నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామశాల డెవలప్‌మెంట్‌కమిటీ ప్రతినిధులు నిర్మల్‌కుమార్ గౌడ్, జలంధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, టివి శ్రీను, లంబుకుమార్, జాషు మోజెస్, శంకరరెడ్డి, బ్యాంకు రమేష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ, మంచినీటి సరఫరా మరియు ఇతర్రతా సమస్యలపై కాలనీలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ అభివృాఎద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైప్ లైన్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసున్నామని అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృాఎద్ధి పనులు చేస్తున్నామన్నారు. కాలనీవాసులు సమస్యలేమైనా ఉంటే నా దృాఎష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీవాసులు సీసీ రోడ్డు కావాలని తన దృాఎష్టికి తీసుకొచ్చారని త్వరలో చర్యలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ మధు ముదిరాజ్, కాలనీ అధ్యకులు వాసుచారి, భీష్మచారి, ఎర్ర అంజి, నాగరాజు గౌడ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కృషి చేస్తారని ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ప్రకాష్‌గౌడ్ గెలుపొందడంతో ఆదివారం కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్‌కు స్థానిక సమస్యలను వివరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మరింత చొరవతో పని చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని సమస్యలను దశలవారిగా ఎమ్మెల్యే పరిష్కరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా యువజనోత్సవాలు-2023కు దరఖాస్తులకు ఆహ్వానం-ఎన్.సుధాకర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃయువజన సర్వీసుల శాఖ సంచాలకులు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ల ఆదేశాలమేరకు జిల్లా యువజన,క్రీడా కార్యాలయం తరపున జిల్లా యువజనోత్సవాలు –2023,ఈనెల 22వ తేదిన ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లోని జిల్లా క్రీడా కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించబడుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి ఎస్,సుధాకర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా యువజనోత్సవాల్లో భాగంగా ఈ కింద్ర తెలిపిన విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు,ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదిన ఉదయంనుంచి సాయంత్రంవరకు నిర్వహించే జానపద నృత్యం ( గ్రూప్),జానపద నృత్యం సోలో,జానపద గీతం ( గ్రూప్ ),జానపద గీతం సోలో పోటీలను జింఖానా గ్రౌండ్స్‌లోని జిల్లా యువజన ,కీడా కార్యాలయంలో నిర్వహించబడుతుందన్నారు. స్టోరీ రైటింగ్,పోస్టర్ మేకింగ్, ప్రకటన,ఫోటోగ్రాఫిలకు సంబంధించిన లైఫ్ స్కిల్ కంపోనెంట్ పోటీలను జిల్లా కార్యాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు తప్పని సరిగ్గా 15నుంచి 29సంవత్సరాల వయస్సుగల ఆసక్తిగల అభ్యర్థులు తప్పని సరిగ్గా హైదరాబాద్ జిల్లా నివాసి అయి ఉండాలన్నారు. రెసిడెన్షియల్ రుజువుగా ఆధార్ కార్డు జిరాక్స్‌ను కాపీని,వయస్సు రుజువుకోసం జిహెచ్‌ఎంసి/ఎం.ఆర్.ఓ.ల నుంచి ఎస్.ఎస్.సి. మెమో అండ్ జనన ధృవీకరణ పత్రాన్ని జతపరుస్తూ,మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పైన పేర్కొన్న ఈవెంట్‌లలో/ విభాగాల్లోపాల్గొనవలసిందిగా జిల్లా యువజన,క్రీడా అధికారి సుధాకర్‌రావు కోరారు. మార్గదర్శకాలు, తమ దరఖాస్తులను ఆఫీస్ ఆఫ్ జిల్లా యువజన క్రీడా కార్యాలయం,స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్,3వ అంతస్థు,బి–303,కలెక్టరేట్ కాంప్లెక్స్,లక్డికాపూల్,హైదరాబాద్‌లో పని వేళల్లో దరఖాస్తులను పొందవచ్చునని ఆయన చెప్పారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 20వ తేదిన సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించవచ్చునని,ఏదైనా సమాచారం అవసరమైతే దయచేసి జిల్లా యువజన క్రీడా కార్యాలయం,జిల్లా కలెక్టరేట్ కాంపెక్స్‌ను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు పూర్తి చేసిన తమ దరఖాస్తులను ఈనెల 20వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించాలని, ఆ తర్వాత వచ్చే దరఖాస్తులను తిరస్కరించబడతాయని ఆయన తెలిపారు.

## ఈనెల 21న రవీంద్రభారతిలో పుట్రేవు రాధాకృష్ణమూర్తి జయంతి కార్యక్రమం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రముఖ రంగ స్థల నటులు స్వర్గీయ పుట్రేవు రాధాక్రిష్ణమూర్తి 92వ జయంతిని పురస్కరించుకొని పురాకృతి (రంగస్థల వేదిక ) తమ వార్షిక సుమాంజలిగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు పేరెన్నికగన్న నటవర్గంతో సత్యహరిశ్చంద్రీయము నాటకాన్ని సమర్పిస్తున్నదని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తడకమళ్ల రామచందర్‌రావు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవహరించనున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత, వరిష్ట కళాకారులను సన్మానించే వారి పరంపరానుసారంగా ఈ సంవత్సరం ప్రముఖ మేకప్ ఆర్టిస్టు పెండాపి గోపిశర్మ, విఖ్యాత నటులు దర్శకులు, ప్రయోక్త రాయపాటి ఆశీర్వాదం లను వారి ప్రతిభా పాటవాలను కళామతల్లికి వారు చేసిన నిస్వార్ధ సేవలను ప్రశంసిస్తు వారిని సత్కరించబోతున్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నట్లు వారు తెలిపారు. వీరి కృషి, సహకారం ఇలాగే కలకాలం కొనసాగాలని పురాకృతి హృదయపూర్వకంగా కోరుకుంటుందన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 17) : వెల్జాల్ గ్రామ పంచాయతీ పరిదిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన కల్వకుర్తి జేఏసి ఛైర్మెన్ సదానందం గౌడ్ తండ్రి దశదిన కర్మ కార్యక్రమంలో సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా యాదయ్యగౌడ్ చిత్రపటానికి పూలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం వెంకట్రావుపేట్ గ్రామం ఆర్లకుంటతాండాకు చెందిన డాక్టర్ భీమ్‌లాల్ కడ్తాల్ గ్రామంలో నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, వెంకటయ్య, చంద్రయ్య గౌడ్, రాఘవేందర్‌గౌడ్, అవినాస్‌గౌడ్, పరంధాములు, అభిలాష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిలు యాదయ్యగౌడ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 17) : మండల పరిదిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన , కల్వకుర్తి జేఏసి అధ్యాక్షులు సదానందంగౌడ్ తండ్రి ఆయిలు యాదయ్యగౌడ్ దందినకర్మ ఆదివారం వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ వైస్ ఛైర్మెన్ ఠాగూర్ బాలాజీ సింగ్‌లు హాజరై యాదయ్యగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, ఎంపిటీసీ సునితా సుదర్శన్‌రెడ్డి, అజీజ్, సోప్పరి శేఖర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకోని వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్17):ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ ఆల్మస్ గూడ గ్రామానికి చెందిన యమజాల జగన్, అతని సోదరుడు యమజాల శ్రీనివాస్(55) మహేశ్వరం మండలం, తుక్కుగూడ గ్రామం, లక్ష్మీ గార్డెన్ సమీపంలో ఉండేవాడు. 17వ తారీకు ఉదయం ఏడు గంటలకు శ్రీనివాస్ కుమారుడు, యమజాల సుధీర్ కుమార్ తన భార్యతో గొడవ పడగా. అదే రోజు తన తండ్రి 5 గంటలకు ఉరి వేసుకొని చనిపోయాడని జగన్ కి ఫోన్ లోచెప్పాడు. వెంటనే అతను సోదరుడు ఇంటికి వెల్లి చూడగా అతని సోదరుడు తన హాలులో ఒక చిన్న టేబుల్ పై కూర్చొనే బంగిమలో ఫ్యాన్ కు నలుపు రంగు వైరుతో ఉరి వేసుకొని చనిపోయాడని గమనించాడు. అందువల్ల అవసరమైన చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కళా రంగానికి చేయూతనిస్తూ, సాహితీ, సాంస్కృతిక వికాసానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సాంస్కృతిక శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మంత్రిని శాలువాతో సత్కరించి జ్ఞాపికతో పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కళా రంగానికి చేయూతనిస్తు సాహితీ సాంస్కృతిక వికాసానికి ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## నూతన నాగేష్ ఫంక్షన్ హాల్ గార్డెన్‌ను ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 17) : మండల పరిదిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన నాగేష్ వెంకట్రావుపేట్ దొంగ రోడ్డు చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన నాగేష్ గార్డెన్, ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు, ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ వెంకట్రామిరెడ్డితో కలిసి రెబ్బెన కట్ చేసి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, చల్లా వంశీ చందర్‌రెడ్డిలు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి, నూతన ఫంక్షన్ హాల్‌లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, మిట్టపల్లి అంజయ్యగుప్త, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, ఎంపీటీసీలు సరిత గణేష్, రమేష్, అంబాజీ, సర్పంచులు రమేష్ యాదవ్, రఘుపతి, కాడమోని శ్రీశైలం, శ్యాంసుందర్ రెడ్డి, నాగేష్ కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు రామన్ గౌడ్, శివాజీ, కిషన్‌జీ, దామోదర్ రెడ్డి, రేణు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అజీమ్, రవీందర్, డేవిడ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17) : మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని దొడ్డిగడ్డతండా గ్రామంలో నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ వేడుకల్లో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామివారి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని, ప్రతి కుంటుంబం చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురిని



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ సుగుణ రవి నాయక్, మాజీ ఎంపీపీ బుజ్జిబాబు నాయక్, మంగ్య నాయక్, ఆనంద్ నాయక్, తేజ నాయక్, దేశ్య నాయక్, కుమార్ నాయక్, వేణు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- భవానీమాత ఆలయంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17) : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారంత ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో గల భవానీ మాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఃఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్‌గౌడ్, బుద్ద నర్సింలు, పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ వరకు కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

**ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుంది**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల ఆదివారం మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసు, వెంకటేష్ లు తన గ్రామం నుండి ఇబ్రహీంపట్నం కట్ట మైసమ్మ వరకు పాదయాత్రగా వెళ్లి తమ మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, చెన్నారెడ్డి గూడ మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్, జెనిగె వెంకటేష్‌లు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్, నాయకులు మోతీలాల్, కారింగ్ జంగయ్య, శివకుమార్, మాజీ ఎంపిటిసి లాలూ నాయక్, శ్రీను, స్వామి, గణేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీ శారదాధామంలో జాతీయ విద్యా విధానం

**- పాఠశాల విద్యకై కార్యప్రణాళిక కార్యక్రమం ప్రారంభం**



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17) : శ్రీ శారదాధామంలో జాతీయ విద్యా విధానం - పాఠశాల విద్యకు కార్య ప్రణాళిక కార్యశాలను కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీ బీ.జగదీశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఈ కార్యశాలలో విద్యారంగంలో సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, అధికారులను భాగస్వామ్యం చేయడం ఆనందదాయకమని అన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా భారతదేశ జీవన విలువల ఆధారంగా నూతన సాంకేతిక ప్రగతిని, రాబోవు తరానికి అందించి తన ప్రగతికి తానె బాటలు వేసుకునే విధంగా అవకాశం కల్పించబడిందన్నారు. చక్కటి పౌరులుగా తీర్చదిద్దబడటానికి జాతీయ విధానం మార్గమును సుగమము చేస్తుందన్నారు. ఇది సమాజం యొక్క శాశ్వత ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని వివరించారు. అందరం కలిసి పని చేస్తే మనం దేశంలో ఎంతో మార్పును సాధించగలమని, దీని ద్వారా ప్రపంచంలో కూడా అనేక మార్పులు చూడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మణిపూర్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్, సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ అధ్యక్షులు తిరుపతిరావు, విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు డాక్టర్ చామర్తి ఉమామహేశ్వర్‌రావు, తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్‌రావు, ప్రాంత కార్యదర్శి ముక్యాల సీతారాములు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# బన్సీలాల్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి

**బన్సీలాల్ నగర్ డెవలప్ మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..పి.మోహన్ , పెండ్యాలసాయి మల్లిక్**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 17):రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ బన్సీలాల్ నగర్ డెవలప్ మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా పి.మోహన్ , ఉపాధ్యక్షులుగా దేవేందర్ వర్మ , ప్రధాన కార్యదర్శిగా పెండ్యాలసాయి మల్లిక్ , కోశాధికారిగా రవి కుమార్,సంయుక్త కార్యదర్శిగా సి.యాదయ్య , భాస్కర్,ఆర్గనైజింగ్ సభ్యులుగా చంద్ర శేఖర్, అశ్వక్, సతీష్, వికాస్, దినేష్, రాహుల్, సలహాదారులుగా సి.నాగరాజు,డి.రాజు, నాగమ్మ , కృష్ణ కుమార్, మోహన్ కుమార్, శరత్ బాబు, మున్నా భాయ్, లాయితమ్మ, నందు, అశోక్, సంతోష్, ఆదిత్య, జగన్,



రవి కుమార్, మంజు, సాయి సంతోష్, మున్నా, మధుకర్ రెడ్డి, నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... కాలనీని మరింత అభివృద్ధి చేస్తూ , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.కాలనీవాసులు ఐక్యమత్యంగా ఉంటు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి మా వంతు కృషి చేస్తానన్నారు.

# అంగరంగ వైభవంగా పురవీధుల గుండా ఊరేగిన అయ్యప్ప స్వామి పల్లకి సేవ

- నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ
- అతిరథ మహారతులందరూ హాజరు

అన్నదాన ప్రభునుదర్శించుకోన్న భక్తులు

కుల్కచర్ల మేజర్ న్యూస్(డిసెంబర్17):అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అయ్యం గారయ్యావే శరణమయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్పస్వామి దీక్ష చేపట్టిన స్వాములుఅయ్యప్ప స్వామి పల్లకి సేవను అత్యంత భక్తి శ్రద్ధలతో ఊరేగింపులు నిర్వహించారు.మండల కేంద్రంలోని అయ్యప్ప కొండ నుండి మైలమ్మ చెరువుల దగ్గర ఉన్న హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్ప స్వామి పల్లకి సేవను ఊరేగింపును నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో కేరళ వైద్యాలతో,మేళా తాళాలతో డప్పుల వాయిద్యాలతో అయ్యప్ప స్వామి పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పల్లకి సేవతో పాటుమైలమ్మ చెరువులోని నీటితో నిండిన కలశాన్ని తీసుకువచ్చి



వైభవంగా అయ్యప్ప స్వామి పల్లకి సేవ

నేడు నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పడిపూజ లోకలశం నీటితో అయ్యప్ప స్వామిని అభిషేకిస్తారు.అనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.ఈ పల్లకి సేవా కార్యక్రమంలో అయ్యప్పసేవాసమితి గురుస్వాములు, అయ్యప్పస్వామిదీక్షస్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో వైభవంగా జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ

- పట్నం ప్యామిలీ అధ్వర్యంలో ఘనంగా జరిగిన పూజ
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్వాములు, నేతలు, మహిళలు



పూజ కార్యక్రమంలొ పాల్గొన్న పట్నం ప్యామిలీ

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః తాండూరు పట్టణంలోనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నాడు మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ప్యామిలీ అధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం ఎంతో ఘనంగా వైబవంగా జరిగింది. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సరి కూడా అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంను పట్నం ప్యామిలీ ఘనంగా ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అయ్యప్ప స్వామి నామ శ్వరణంతొ బాజన, కీర్తనలతో స్వాములు భారీ ఎత్తున పాల్గోన్నారు. ఈ పూజ కార్యక్రమంకు తాండూరు పట్టణంతో పాటు సెగ్మెంట్‌లోనీ వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, అయ్యప్ప స్వాములు పాల్గోన్నారు. ఈ పూజకార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, అయన సతీమణి అయిన వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, వారి కుమారుడైన రినిశ్ రెడ్డి, కూతురు అల్లుడు మనీషా హిమదిఫ్ రెడ్డిలతొ పాటు వివిధ పార్టీ లకూ చెందిన సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రావు, రవి గౌడ్, సురేందర్ రెడ్డి, బలేస్వర్ గుప్తా, సిద్రాల శ్రీనివాస్, నారాయణ రెడ్డి, నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ స్వప్న, పలువురు కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

మున్సిపల్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి



షామీర్పేట మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః
ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీ యం అని తూముకుంట మున్సిపల్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపల్ పరిధిలోని 14వ, వార్డు యెలిగలగూడ లో మోర లక్ష్మీనరసింహ జ్ఞాపకార్థం వారి కుమారుడు మోర దీపక్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఉషోదయ లేసర్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.సుమారు 150 మందికి కంటి వైద్య పరీక్షలు చేసుకొన్నా రు,వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అవసరం ఐన వారికి త్వరలోనే ఉచితంగా కళ్ళ అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ 14 వ, వార్డు కౌన్సిలర్ కోడిమెల ఉమా ఆంజనేయులు, ఆసుపత్రి వైద్యుడు డాక్టర్: సుమన్, సిబ్బంది పరుశురామ్, విజయ్, పూజశ్రీ, స్థానికులు మోర సత్యనారాయణ, మోర మహేష్, మోర బాలకృష్ణ, మోర భాను, మోర మల్లేష్, మోర దశరథ్, మోర నర్సింహ, మోర హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డిని సన్మానించిన సీపియస్ సంఘం నాయకులు



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న సిపిఎస్ సంఘం నాయకులు

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః గత ఎన్నో ఏళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం అమలు గురించి అసెంబ్లీలో ప్రతిపాదన తెచ్చి తప్పక అమలు జరిగేలా చూస్తామని ప్రకటించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డినీ ఆదివారం సిపిఎస్ సంఘం నాయకులు పరిగి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా సీపియస్ సంఘ నాయకులు చంద్రకాంత్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పాత పెన్షన్ సాధన కోసం ఎన్నో రకాల పోరాటాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల సిపిఎస్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, నరసిం హ రాజు, లక్ష్మీనరసింలు, యాదగిరి గౌడ్, సుధాకర్, భీమయ్య, శ్రీనివాస్, మల్లే శం మరియు కుల్కచర్ల, దోమకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్టియు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః
కుల్కచర్ల మండలం పరిధిలోని కాముని పల్లి గ్రామంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన సురేష్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర పిఆర్టియు శాఖ నుండి మంజూరు చేయబడిన లక్ష రూపాయల చెక్కుని జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, మండల శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభ్యత్వం ఉన్న ఉపాధ్యాయులకు పిఆర్టియు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల అసోసియేట్ అధ్యక్షులు పరందాములు, రాష్ట్ర నాయకులు పెంటయ్య, నర్సింలు, వెంకటయ్య, కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, చౌడపుర్ అధ్యక్షులు గులాం, మండల నాయకులు శేకర్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17)ః తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌ని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ ప్రాంతానికి చెందిన ప్రసాద్ కుమార్‌ని స్పీకర్‌గా ఎంపిక చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని కోరారు. స్పీకర్‌ను కలిసి వారిలో విడిడిఎఫ్ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు రాంరెడ్డి, విజయ్ కుమార్, సుజిత్ తదితరులు ఉన్నారు.

## నేడు కొడంగల్‌లో ముస్లిం మహిళలకు ఇస్తేమా



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 17): కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో గల ఉర్దూ ఘర్ (షాదిఖానా)లో ముస్లిం మహిళల కోసం సోమవారం ఇస్తేమా ఏర్పాటు చేయడం జరిగిందని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఇస్తేమా కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రిజ్వాన్ జరీన్, ఆదిబ ఆఫ్రీన్, సోబియా సహెర్, అమ్రీన్ సిద్ధిఖి, అమీజాఫ్‌షీన్‌లు పాల్గొంటారని తెలిపారు. ఇస్తేమా (సమావేశం)లో సమాజంలో మంచి, చెడులు తదితర అంశాలపై వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కొడంగల్ మండలంలోని ముస్లిం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహిళల కోసం భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు నయిమ్ రహీం, యూసుఫ్, షాకీర్‌ఖాద్రీ, సయ్యద్ మునీర్ ఖాద్రీ, షేక్ అహ్మద్, ఆసిఫ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

## వినియోగదారుల ఫోరం రాష్ట్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా యం.వెంకటేశం



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 17): కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన యం.వెంకటేశంను తెలంగాణ వినియోగదారుల ఫోరం రాష్ట్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఆదివారం జాతీయ వినియోగదారుల ఫోరం వైస్ ప్రసిడెంట్ బి.పూర్ణచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో తనను రాష్ట్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు యం.వెంకటేశం తెలిపారు.

## కొర్రెముల చైతన్య నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



కాలనీ నూతన అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17) : కాలనీ అభివృద్ధి కోసం నూతన అసోసియేషన్ కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుదని నూతన అధ్యక్షుడు మాధవ రావు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గం సమావేశంలో అధివారం అధ్యక్షుడిగా మాధవ రావు, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌లను అసోసియేష న్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడు తూ కాలనీ వాసులను ఐక్యపరుస్తూ మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణలో ముందుకు సాగుతామని తెలిపారు. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నికకు సహకరించిన సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ పదవులకు రాజీనామా చేయండి

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దుద్దు ప్రణయ్ డిమాండ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17) : రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్పొరేషన్ల నామినేటెడ్ పదవులను రద్దు చేసినప్పటికీ నార్సింగి వ్యవసాయ కమిటీ పాలకవర్గం సమావేశం నిర్వహించడం విడ్డూరమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దుద్దు ప్రణయ్ డిమాండ్ చేశారు. గత కొద్ది నెలల క్రిందే పదవి కాలం పూర్తి అయినప్పటికీ వారు పదవులు అనుభవించడం విడ్డూరమని ఆయన మండిపడ్డారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసిందని, ఆ తీర్మానాలు ఎలా చెల్లుతాయని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని నామినేటెడ్ పోస్టులను రద్దు చేసిన విషయం తెలిసిందే కాని మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పుడు వారి పదవులు ఎలా చెల్లుతాయని అన్నారు. స్వచ్చందంగా వైదొలగాలని, తొలగించే వరకు చూసుకోవద్దని సూచించారు.

# మణికొండలో కొనసీమ పెద్దిరాజు రుచులు హోటల్ ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17): మణికొండ మున్సిపల్‌లోని గోల్డెన్ టెంపుల్‌రోడ్డులో కొనసీమ పెద్దిరాజు రుచులు హోటల్ నూతనంగా ఏర్పాటుచేయగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందరికి అందుబాటులో ఉంటూ మంచి ఫుడ్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోల శ్రీరాములు, నాయకులు వసంతచౌహన్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.



### నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే కుటుంబ నియంత్రణను పురుషులు సద్వినియోగం చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ ( డిసెంబర్ 17): ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగే కుటుంబ నియంత్రణ(వాసెక్టమి) ఆపరేషన్ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సరిత పేర్కొన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి అవరణలో ప్రత్యేకంగా పురుషులకు మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ను జరపనున్నట్లు తెలిపారు. కుటుంబ ఆపరేషన్ కై ఆసక్తిగల పురుషులు సమీపంలోని ఏఎన్ఎంలను,డాక్టర్లను గాని సంప్రదించాలని కోరారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి 1100 రూపాయలు పారితోషక నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకునే వారికి ఎలాంటి కోత కుట్లు ఉండదని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణపై మగవారు భయబ్రాంతులకు గురికాకుండా నేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ను చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

# స్పీకర్‌కు ఘనస్వాగతం పలికిన చేవెళ్ల నాయకులు

**-స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను సన్మానించిన చేవెళ్ల నాయకులు**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17) : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఎన్నికై చేవెళ్లకు మొదటిసారి రావడంతో ఆదివారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, అసెంబ్లీ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి,పడాల రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షులు దేవర సమతావెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనే సరితాప్రతాప్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, చేవెళ్ల సొసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీను, సీపీఐ కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, ప్రభులింగం,చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ పాటి దామోదర్, ఉపాధ్యక్షులు పాండు, మాజీ సర్పంచులు లొంక శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కడమంచి నారాయణదాస్, సత్తిరెడ్డి, బక్కరెడ్డి యాదిరెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17): కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో అనారోగ్యంతో మృత్యువాతపడ్డవారి కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దొరగంటి జంగయ్య ఆదివారం ఉదయం 5 గంటలకు మరణించడాన్ని తెలుసుకున్న జడ్పిటిసి దశరథ్ నాయక్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వెంటనే జంగయ్య ఇంటికి చేరుకొని జంగయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన వరుణ్ ఈనెల 16న సాయంత్రం మరణించినట్లు తెలుసుకున్న జడ్పిటిసి వెంటనే సాలార్‌పూర్ గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జడ్పిటిసి వెంట ఎంపిటిసి ప్రియరమేష్, మాజీ ఎంపిపి సువాలి పంతునాయక్, మాజీ ఎంపిటిసి సాయిలు, వార్డు సభ్యులు శంకర్, బాబా, జగన్, చంద్యా, పాండు, నాయకులు దాస్య, జైపాల్, బన్సీలాల్, శ్రీను, లాలు, శ్రీకాంత్, అంజి, శ్రీను, సురేష్ , రాజుచ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రమైనది

**మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమంలో నవదుర్గా టెక్స్‌టైల్స్, ఓంప్రకాష్ అభిషేక్ రోలింగ్ మిల్ యాజమాన్యం**



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17): నిష్ఠ, నియమాలతో 41రోజుల పాటు చేపట్టే అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రమైనదని నందిగామ మండల పరిధిలోని నవదుర్గా టెక్స్‌టైల్స్, ఓంప్రకాష్ అభిషేక్ రోలింగ్ మిల్ యాజమాన్యం పేర్కొంది. భక్తిభావాలు పెంపొందించేందుకు తమవంతు సహకారం ఎల్లవేళలా వుంటుందని వారు పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారణ భక్తుల నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం నవదుర్గా టెక్స్‌టైల్స్, ఓంప్రకాష్ అభిషేక్ రోలింగ్ మిల్ యాజమాన్యం వారిచే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు మాలధారణ భక్తులు, గురుస్వాములతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అన్నదాతలను మాలధారణ భక్తులు , అయ్యప్ప దేవాలయ కమిటి సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటి సభ్యులు జంగయ్యగౌడ్, కావలి మల్లేష్, కోడిచెర్ల యాదయ్య, చందు, మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

## 'మల్కాజిగిరి'లో మౌలిక సదుపాయాలు కల్పించండి : కేంద్ర మంత్రులకు విన్నవించిన కరుణా గోపాల్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు కరుణా గోపాల్ వార్తాకవి న్యూఢిల్లీలో ఇద్దరు క్యాబినెట్ మంత్రులను కలిసి విన్నవించారు. సఫిల్‌గూడ లెవల్ క్రాసింగ్ (ఎల్ సీ 254) మూసివేతతో ప్రజలు ఇబ్బందిపడుతున్న విషయాన్ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృాఎష్టికి తీసుకువెళ్లారు. ట్రాఫిక్ కదలికలపై దాని ప్రభావాన్ని వివరించారు. సనత్‌నగర్ మీదుగా మౌలా–అలీ, హైటెక్ సిటీల మధ్య ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఎంఎంటీఎస్ ఫేజ్ ప్రాజెక్ట్‌ను కూడా వేగవంతం చేయాలని మంత్రిని కోరారు. కేంద్ర గృాఎహనిర్మాణ, పట్టణాభివృాఎద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో జరిగిన సమావేశంలో ప్రస్తుత మెట్రో రైలు నెట్‌వర్క్‌ను మల్కాజిగిరి/ఈసీఐఎల్/త్రిముల్గేరి/బోవెన్‌పల్లి/బోలారం తదితర ప్రాంతాలకు విస్తరించాలని అభ్యర్థించారు. దీంతో నగర అభివృాఎద్ధి కూడా సులభతరం అవుతుందన్నారు. ప్రయాణికులకు అవాంతరాలు లేని వేగవంతమైన ప్రయాణం సాధ్యమవుతుందన్నారు. మెట్రో ప్రయాణం నగరంలో కార్బన్ ను తగ్గిస్తుందన్నారు. ప్రధాని మోదీ నెట్ జీరో విజన్‌కు ఇది దోహదం చేస్తుందన్నారు. రామకృాఎష్ణ పురం (ఆర్కే పురం) ఫ్లైఓవర్‌ను 2 నుంచి 4 లైన్లుగా విస్తరించి ట్రాఫిక్‌ను సులభతరం చేయాలన్నారు. మంత్రుల స్పందన..కరుణా గోపాల్ వర్తకవి విజ్ఞప్తులను స్వీకరించిన కేంద్రమంత్రులు ఇద్దరూ వీటిపై చర్యకు హామీ ఇచ్చారు. అశ్విని వైష్ణవ్ ఎల్‌సీ 254 సమస్యను అధ్యయనం చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించమని తన కింది అధికారులను ఆదేశించారు. హర్దీప్ సింగ్ పూరి కూడా సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.



మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని కరుణా గోపాల్ ను వెల్ఫేర్ అసోసియేషన్స్ (ఆర్‌డబ్ల్యుఏ) అధ్యక్షుడు బీటీ శ్రీనివాసన్ కోరారు. సఫిల్‌గూడ లెవల్ క్రాసింగ్ మూసివేత సఫిల్‌గూడ లెవల్ క్రాసింగ్ (ఎల్ సీ నెం 254) మూసివేయడం వల్ల ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలకు అంతులేకుండా ఉంది. గేట్‌కు మరమ్మతుల నిమిత్తం ఎల్ సీ 254 ను 2022. డిసెంబర్ లో మూసివేశారు. మల్కాజిగిరి శివారు నడిబొడ్డు గుండా వెళ్లే ఈ లెవెల్ క్రాసింగ్‌ను సుమారు లక్ష మంది ప్రజలు ఉపయోగిస్తున్నారు. ఈ ఎల్‌సీ వివిధ ప్రాంతాలను కలిపే లింకింగ్ మార్గం కావడంతో దీనిని తరచూ మూసివేయడం వల్ల వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దశాబ్ద కాలంగా ఈ సమస్య అపరిష్కృాఎతంగానే ఉంది. గేటు మూసివేయడంతో మొత్తం ట్రాఫిక్ టీ జంక్షన్ మీదుగా వెళుతోంది. ఫలితంగా రద్దీ సమయాల్లో గందరగోళంగా ఉంటుంది. ఈ ఎల్ సీ వద్ద ఏదైనా ప్రత్యామ్నాయ ఆర్ యూ బీ/ ఆర్ వో బీ నిర్మించాల్సి ఉంది. ఎస్ఆర్‌డీపీ ఫేజ్ 4 కింద ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో తెలంగాణ ప్రభుత్వానికి అనేక అభ్యర్థనలు వచ్చాయి. కానీ జీహెచ్ఎంసీ నుంచి స్పష్టమైన స్పందన లేదు.ఎంఎంటీఎస్ ఫేజ్ ప్రాజెక్ట్‌ను వేగంగా ట్రాక్ చేయమని అభ్యర్థించారు. మౌలా–అలీ, హైటెక్ సిటీ మధ్య సనత్‌నగర్ మీదుగా ప్రతిపాదిత ప్రాజెక్ట్ అమలు చేయబడితే, ఈ మార్గం ద్వారా కార్యాలయానికి వెళ్లేవారికి, ఇతరులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.

# గాడ్జెట్స్‌తో సృజనాత్మకత లోపిస్తుంది

**- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు - ఘనంగా రెసోనెన్స్ కళాశాల రెసోఫెస్ట్**










హైదరాబాద్, మేజర్‌న్యూస్ః 'గాడ్జెట్స్' అతిగా వాడటం వల్ల సృాఎజనాత్మకత లోపిస్తుందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు హెచ్చరించారు. రెసోనెన్స్ కళాశాల హైదరాబాద్ ఆధ్వర్యంలో కళాశాల ఫెస్టివల్ 'రెసోఫెస్ట్' ను ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైనంత వరకు ఉపయోగించాలన్నారు. అధికంగా ఉపయోగిస్తే వ్యక్తిత్వంపై ప్రభావం చూపుతుందన్నారు. ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోతామని తెలిపారు. ప్రతిదానికి గూగుల్ పై ఆధారపడతున్నారన్నారు. పిల్లలు క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, మాతృాఎభాషలో అనర్గళంగా మాట్లాడటం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని కోరారు. తరువాత ఇతర భాషలు నేర్చుకోవాలన్నారు. విద్య డిగ్రీ కోసం కాదన్నారు. ప్రాపంచిక జ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసమన్నారు. మీరు పొందిన జ్ఞానం, మీ విధిని ప్రకాశవంతం చేస్తుందన్నారు. 'నేర్చుకోండి, సంపాదించండి, మీ మాతృాఎభూమికి తిరిగి వెళ్లండి, మీ పొరుగువారికి సహాయం చేయండి' అని అన్నారు. కేర్ అండ్ షేర్ అనేది వసుధైక కుటుంబంపై నమ్మకం ఉన్న ప్రధాన భారతీయ తత్వశాస్త్రంలో భాగమన్నారు. ఆరోగ్యకరమైన వ్యాయామ నియమావళిని కలిగి ఉండాలన్నారు. రోజూ యోగా చేయాలన్నారు. పోషక విలువలు గల భారతీయ ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఫాస్ట్ ఫుడ్స్ తింటే వ్యాధులకు ఆహ్వానం పలికినట్టేనన్నారు. మీరందరూ దేశం ముందుకు సాగే ఉద్యమంలో చేరాలన్నారు. దేశం మొదట, నేనే చివర అనే ధ్యాసతో ఉండాలన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృాఎభూమికి కృాఎతజ్ఞతతో ఉండాలని కోరారు. రెసోనెన్స్ ప్రారంభం నుంచి పది లక్షల మంది విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం శిక్షణ ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. గత ఐదేళ్లలో రెసోనెన్స్ ఎడ్యువెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కే వర్మ, హైదరాబాద్ రెసోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా ప్లస్ టూ ఎడ్యుకేషన్ కోచింగ్‌లో కొత్త శిఖరాలకు తీసుకెళ్లారని అభినందించారు. ఈ సందర్భంగా హాస్య నటుడు కన్నెగంటి బ్రహ్మానందం మాట్లాడుతూ వివేకాన్ని పెంపొందించుకోవడానికి, ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి విద్య చాలా అవసరమన్నారు. దేవుడు అవకాశం ఇస్తాడని, ఎంపిక కాదని తెలిపారు. మనం ఆ అవకాశాన్ని చేజిక్కించుకోవాల్నారు. అప్పుడే మనం ఆశించే ఎత్తులను చేరుకోగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ రెసోఫెస్ట్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక్ అవకాశమన్నారు. రోజువారీ చదువుల నుంచి అవసరమైన విశ్రాంతిని అందిస్తుందన్నారు. విద్యార్థులు అత్యంత కీలకమైన పరీక్షకు సిద్ధమవుతున్నప్పుడు మరింత ఉత్సాహంతో ముందడుగు వేసేందుకు ఒక అవకాశమని తెలిపారు. అత్యుత్తమ అకడమిక్ పని తీరును కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు కూడా ఇదొక అవకాశమని పేర్కొన్నారు. అన్ని బ్రాంచ్‌లలో పోటీలు నిర్వహించామన్నారు. విజేతలందరితో గ్రాండ్ ఫినాలేను ఇక్కడ నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఇది మూడవ ఎడిషన్ అన్నారు. రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రం జేఈఈ, మెయిన్స్, అడ్వాన్స్‌డ్, ఇతర ఇంజినీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉంది. వివిధ క్యాంపస్‌ల నుంచి రెసోనెన్స్ విద్యార్థులు ఐదు వేల మంది హాజరయ్యారు. సినీ నటి కాజల్ అగర్వాల్, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా దేవి చిగురుపాటి, టీ హబ్ సీఈవో శ్రీనివాసరావు మహంకాళి, కామినేని హాస్పిటల్స్ సీవోవో గాయత్రీ దేవి కామినేని పాల్గొన్నారు. విద్యార్థులు పరీక్షలకు ముందు అకడమిక్ షెడ్యూల్ నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఈ రంగుల సాంస్కృాఎతిక మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆట పాటలతో ప్రేక్షకులను ఉర్రుతలూగించారు.

## వృద్ధాప్యం ఒక వరం - ఒక అదృష్టం

**-కోరికలను నియంత్రించుకోవాలి - ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**-ఆప్యాయతలు కలిగి ఉండాలి - అవకాశం ఉన్న మేర సహాయ సహకారాలు అందించాలి -కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, విశ్రాంత ఉన్నతాదికారి కృష్ణాదిశేషు పెంటపాటి**



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వృధ్యాప్యం అనేది ఒక వరం, ఒక అదృష్టం జీవితంలో చివరి మజిలీ అని ఈ వయస్సులో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కొరికలు నియంత్రిం చుకో వాలని, క్షమాగుణం అలవ ర్చుకొని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ప్రేమ ఆప్యాయతలతో కలిగి ఉండాలని, అవకాశం ఉన్న మేర సహాయ సహకారాలు అందించాల్సిన సమయమని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, ఎఫ్.సి.ఐ విశ్రాంత ఉన్నతాధికారి కృష్ణాదిశేషు పెంటపాటి తెలిపారు. చివరి మజిలీ ఎవరికి భారం కాకుండా చూసుకోగలిగితే మాత్రం నిజంగా వృధ్యాప్యం ఒక వరమేనని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆయన సూర్యతో మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నూరేండ్ల జీవితం క్లుప్తంగా చెప్పుకుంటే బాల్యం నుంచి మొదలవుతుందని బాల్యంలో తల్లిదండ్రుల చాటున బాధ్యతలంటే ఏమాత్రం తెలియజని వయస్సులో తప్పటడులతో పెరిగితే ఆ తర్వాత ఓమారందశలో తెలిసీ తెలియని వయస్సు తప్పుడు నిర్ణయాలు అధఃపాతాలానికి నెట్లేస్తే మంచి ఆలోచనలు నిర్ణయాలు ఉన్నతంగా జీవించడానికి దోహదపడతాయన్నారు. సరైన అవగాహనతో కుదురుకోవడానికి ప్రయత్నం చేసే వయస్సు, జీవితానికి పునాది లాంటిదని తెలిపారు. తర్వాత దశ యౌవ్వనం బాధ్యతలు, త్యాగాలతో పాటు కష్ట సుఖాలతో ఉగాది పచ్చడి లాంటిదని వివరించారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు గౌరవం మర్యాదలతో కూడుకుంటుందన్నారు. కుటుంబ బాధ్యతలు సక్రమంగా నెరవేర్చాల్సిన వయస్సు జీవితం చివరి దశలో తనకు తన జీవిత భాగస్వామికి ఏ మాత్రం వడిదుడుకులు లేని ప్రణాళిక వేసుకునే వయస్సు. తరువాత దశ వృద్దాప్యం, మనిషి జీవితంలో చివరి మజిలీ అని రాను రాను తన పనులు తాను చేసుకోలేని స్థితి తనకంటూ తన వారు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అపారమైన ఆలోచనలు, అనుభవాలతో తియ్యటి జ్ఞాపకాలు కలిగి ఉంటుందని తెలిపారు. సమాజం పట్ల చక్కటి అవగాహన కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చేతనైనంతలో సహాయ సహకారాలు అందిస్తు, సానుకూల దృక్పధం ఆలోచనలతో ఉన్నట్లయితే జీవితం ప్రశాంతంగా ఉంటుందని, చివరి మజిలీ ఎవరికి భారం కాకుండా చూసుకోగలిగితే వృధ్యాప్యం నిజంగా ఒక వరం, అదృష్టంగా భావించాలని ఆ దిశగాప్రతి ఒక్కరు సాధ్యమైనంత వరకు పయనించాలని సామాజిక వేత్త, విశ్రాంత ఉన్నతాధికారి కృష్ణాదిశేషు ఆకాంక్షించారు.



తెలుగులో రంగస్థలం 200ఏళ్ల వెనుక వుందని ఆధునిక తెలుగు నాటక సారథి దెంచ నాల శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా వస్తున్నా రంగస్థల పరిణామాలను గమనించక పోవడమే కారణమని అన్నారు.నిఘంటువులు తెలుగులో మరిన్నిరావాల్సిన అవసరం వుందని మధు జ్యోతి పేర్కొన్నారు.కుల మాండలికాలు జనం లో ఉన్న ఎన్నో పదాలు నిఘంటువుల్లో రావాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.అనువాదాలు దేశాల మధ్య దౌత్య స.బంధాలను సైతం పెంచుతాయని వక్తలు పేర్కొన్నారు.మధ్య తరగతి కుటుంబాలు బ్రాహ్మణ భావజాలం సందేశాలు ..ఇదే మూసలో నాటకాలు సాగుతున్నాయని దెంచనా ల అన్నారు.సందేశం అంతర్లీనంగా వుండాలని మన ప్రాచీన సంస్కృాఎత నాటకాలు ఉదాహరణగా చెప్ప వచ్చునని అన్నారు.అంతరంగ ప్రపంచం లో మార్పును తీ సుకురాని నాటకాలు వ్యర్థమని శ్రీనివాస్ అన్నారు.1996లో తాను దేశమంతా తిరిగి దేశ ఆధునిక నాటక రథ సారదుల వద్ద 6యేళ్లు నాటక పాఠాలు నేర్చుకున్నట్లు తెలిపారుహిందీ లోకి అనువాదం అయ్యాకే ఇతర దేశ భాషల్లోకి అనువాదాలు జరుగుతున్నాయని జే ఎల్ రెడ్డి అన్నారు.రచన గొప్పగా ఉంటేనే అనువాదాలు నిలుస్తాయని అన్నారు. ఆటా/ఆధ్వర్యంలో తెలుగు విశ్వ విద్యాలయం లో ఈ సాహితీ సదస్సు జరిగింది.ముషీరాబాద్/రవీంద్రభారతి

# ఆన్‌లైన్‌లోన్ యాప్‌ల వలకు చిక్కి మోసపోవద్దు

## జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17)ః అత్యాశతో ఎక్కువ డబ్బు పొందాలనే ఆలోచనతో ఆన్‌లైన్ లోన్ యాప్‌ల వలకు చిక్కి.. తీవ్రమైన మానసిక వేదనలకు గురి కావద్దని తము ఇబ్బంది పడటమే కాకుండా కుటుంబాన్ని ఇబ్బందుల పలు చేయవదని జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి తెలిపారు. సైబర్ నేరం జరగగానే తక్షణమే హెల్ప్ లైన్ నెంబర్లకు 1930 కాల్ చేయండి మరియుగ్రాఇఖ్కలో వెంటనే పిర్యాదు చేయాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మోసపోతారని కొత్త కొత్త పద్ధతులతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఓటీపీ, సీవీవీ, బ్యాంక్ వివరాలు ఇతరులకు చెప్పవద్దని, సైబర్ నేరగాళ్ళు ముందు గా నమ్మించి, అట్టి యాప్‌లకు యువకులను బానిస చేసి వారి నుండి డబ్బులు దండుకుంటారు అనే విషయాన్నీ యువకులు గ్రహించాలని ఎవ్వరు కూడ ఈజీ మనీకీ అలవాటు పడవద్దు అని కష్టపడి పని చేయాలనీ జిల్లా తెలలిపారు. గుర్తింపు లేని ఆన్‌లైన్ యాప్‌ల వలకు చిక్కి అప్పులు తీర్చలేక కొందరు ప్రాణాలు తీసుకుంటుంటే, మరికొందరు తీవ్రమైన మానసిక వేదన అనుభవిస్తున్నవారు. ఆర్థిక కష్టాల నుంచి బయటపడేందుకు, జల్సాలకి అలవాటు పడి, వ్యసనాలకి బానిసై కొందరు ఈ లోన్ యాప్ ఊబిలో చిక్కి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు న్నారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులను యుట్యూబ్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాలలో యాడ్‌ల ద్వారా కూడా లోన్స్ తీసుకునేలా ప్రోత్సహిస్తు న్నారు.. ఆ వలలో పడి మోసపోకండి. రుణ యాప్‌ల్లో చాలా వరకు ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధగా ఉన్నాయని, ఆర్బీఐ వద్ద నమోదు కాని యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవొద్దని సూచిం చారు. ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టిపరిస్థితుల్లో ఎవరికి ఇవ్వరాదని, లోన్ యాప్‌ల వలన ఫోన్ లోని వ్యక్తిగత, విలువైన సమాచారం, ఫోన్ కాంటాక్ట్స్, ఫోటోలు తీసుకుని ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. సకాలంలో చెల్లించకపోతే వడ్డీ 2, 3 రెట్లు ఎక్కువగా వసూలు చేస్తారు. లోన్ యాప్‌ల బెదిరింపులు, నోటీసులకు బాధితులు భయపడకుండా ధైర్యంగా ఉండాలని, మిత్రులు, బంధువులకు సమస్య గురించి వివరించాలన్నారు. వేధింపులకి గురి చేస్తున్నట్లు ఆధారాలను సేకరించి పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం మంచిదన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్, సంబంధం లేని మెసేజ్ లింకులు తెరిచి చిక్కుల్లో పడుతున్నారు. అవగాహన ఉన్న వారు తక్షణం స్పందించి పోలీసులు లేదా హెల్ప్ లైన్ నంబర్లకు సంప్రదించాలని తెపపారు.

# 23న జిల్లా యువజనోత్సవాలు

## జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బల రామ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః యువజన సర్వీసుల శాఖ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఈ నెల 23న, ప్రారంభమవుతాయని ఆ శాఖ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బల రామారావు తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాల కింద, అనేక అంశాలలో యువజనులకు పోటీలు నిర్వహించనున్నట్టు ఆయన వెల్లడించారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ – మల్కాజిరి జిల్లాకు సంభందించిన కళాకారులైన యువతి, యువకులకు ఈ క్రింది అంశాలలో పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇందులో ముఖ్యంగా, జానపద నృత్యం – సమూహం, జానపద నృత్యం వ్యక్తిగత, జానపద పాట – సమూహం, జానపద పాట– వ్యక్తిగతం,లైఫ్ స్కిల్స్ కాంపోనెంట్ –కథా రచన, పోస్టర్ మేకింగ్, ప్రకటన, ఫోటోగ్రఫీ పోటీలోని ప్రతీ అంశంలో విజేతలను నిర్ణయించి మొదటి స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఈ పోటీలో 23 న, జరుగుతాయన్నారు. ఈ పోటీలో పాల్గొనే యువ కళాకారులు మేడ్చల్ – మల్కాజిరి జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. అలాగే, ఈ జిల్లా స్థాయి పోటీలు జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి మీటింగ్ హాల్లో జరుగుతాయన్నారు. పోటీలలో పాల్గొనే యువతీ యువకులు వయస్సు పోటీ నిర్వహించు నాటికి 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలలోపు ఉండాలని, పోటీలో పాల్గొనే అంశానికి సంబంధించిన సామగ్రిని సంబంధిత యువ కళాకారులు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. జానపద నృత్యము బృందంలో 10 మంది సభ్యుల బృందం 15 నిమిషాల గరిష్ట కాలపరిమితి మించకుండా ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. సీడీ లను పెన్ డ్రైవ్ లు గాని అనుమతించబడవని తెలిపారు. జానపద పాటల బృందం 10 మంది కంటే ఎక్కువ ఉండరాదన్నారు. రికార్డు చేయబడిన సీడీలను, పెన్ డ్రైవ్‌లు గాని అనుమతించబడవని కూడా ఆయన పేర్కొన్నారు.

# పాండురంగారెడ్డిని పరామర్శించిన స్పీకర్ ప్రసాద్ కుమార్



మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17)ః మోమిన్‌పేట్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడలో ఇటీవల పాండురంగారెడ్డి కుమారుడు అభిలాష్ రెడ్డి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను అసెంబ్లీ స్పీకర్, ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుబూతి తెలుపుతూ తము ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, గ్రామ సర్పంచ్ రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటఫ్ః17వికెబిడి14...

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



దగ్ధమైన ఇంటి పరికరాలు

పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ ఇల్లు దగ్ధమైన ఘటన మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో చోటుచేసు కుంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానికులు మరియు ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం... చాకలి రాజు (38) వ్యవసాయ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే ఉదయం 9 గంటలకు పొలం పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైందని పక్కింటి వారు ఫోన్ చేసి చెప్పడంతో హుటాహుటిన ఇంటికి వచ్చి చూడడంతో విలువైన వస్తువులన్నీ ఖాళీ బూడిద అయినట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో దాచుకున్న 80 వేల రూపాయలు విలువైన వస్తువులు రిఫ్రిజిరేటర్ టీవీ బీరువా వంట సామాగ్రి దగ్దమైనట్లు తెలిపారు. సుమారుగా లక్ష యాభై వేల వరకు నష్టం జరిగి ఉండవచ్చు అని పేర్కొన్నారు. అధికారులు ఆదుకొని న్యాయం చేయాలని కోరారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యేకు కడ్తాల్ ముస్లీం, మైనార్టీల శుభాకాంక్షలు



కసిరెడ్డిని సత్కరిస్తున్న ముస్లీం, మైనార్టీలతో
మండల కోఆప్షన్ సభ్యులు జహంగీర్‌బాబా

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17): కల్వకుర్తి శాసనసభ్యులుగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం కడ్తాల్ మండల ముస్లీం, మైనార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న ముస్లీం, మైనార్టీలు కసిరెడ్డిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్ బాబా, మసీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, ఉపాధ్యక్షుడు జావిద్, కాంగ్రెస్ నాయకులు జహంగీర్‌అలి, అహ్మద్ జాని, మైనారిటీ నాయకులు లాయక్ అలి, అబ్దుల్ వహబ్, గౌస్, ఇమ్రాన్, లతీఫ్, నిజాం, సాదిక్, రహీమ్, మహబూబ్ అలీ, హమీద్, రఫీక్, వాజెద్, నదీమ్ రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్ర ముగ్దులను చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 17) : ఆదివారం ఆసీఫ్‌నగర్‌లోని సూరజ్ గార్డెన్ ఫంక్షన్‌హాల్లో శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో ప్రణవి నిత్య శ్రీ అయ్యప్ప స్వామి చరిత్ర మీద నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్యప్రదర్శనలో చిన్నారులు ఎంతో నైపుణ్యంతో నృత్యాన్ని చేస్తుండటంతో అక్కడ ఉన్న వారు చిన్నారుల నృత్యా నికి మంత్రముగ్దులయ్యారు.

# ప్రారంభమైన గోదాదేవి ధనుర్మాస వ్రత దీక్షలు

## దేవునిపడకల్ సర్పంచ్ కాడమోని శ్రీశైలం




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 17) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామంలో వెలసిన వేంకటేశ్వర స్వామి గోదాదేవి ధనుర్మాస వ్రతదీక్ష ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయని దేవునిపడకల్ సర్పంచ్ కాడమోని శ్రీశైలం తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు జరుగుతాయ ని సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. ఈ ఉత్సవాలు పూర్తి అయ్యే వరకు స్వామి వారి అలంకరణ కోసం 15 వేల రూపాయల తన స్వంత ఖర్చుతో ప్రతిరోజూ పూలు తెప్పించి స్వామి వారి సేవకు అందజేయడం జరుగుతుందని సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచారి, పద్మనాభం, ఆలయ ఉద్యోగి ఆంజనేయులు, పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ కార్యక్రమం పాల్గొన్న దోమ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు మాలి విజయ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః దోమ మండల పరిధిలోని గుముడల్ గ్రామంలో మాజీ సర్పంచ్ దోకురి వెంకటయ్య సోదరుడి డోకూరి రామయ్య, గ్రామ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డోకురి శివ .గృహప్రవేశ వేడుకలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లా రెడ్డి ,మాజీ ఎంపీటీసీ బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వృద్దురాలు మృతి



మృతి చెందిన మాణిక్యమ్మ

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 17)ః ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం కుల్కచర్ల మండలం పరిధిలోని చెరువు ముందలి తండా (కే)లో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం... చెరువు ముందలి తండాకు చెందిన మూడవత్ మాణిక్యమ్మ (68) వీరి ఇంటి పక్కన ప్రకాష్ అనే వ్యక్తి పెళ్లి ఉండటంతో మాణిక్యమ్మ ఇంటి నుండి కిటికీ గ్రిల్స్ ను తాకుతూ కరెంటు వేసుకున్నారు. మాణిక్యమ్మ ఉదయం 3 గంటల ప్రాంతంలో బయటికి వెళ్లేందుకు గ్రిల్స్ సహాయం తీసుకోవడంతో కరెంట్ షాట్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీశైలం తెలిపారు.